చిన్నకథ

తెల్లగులాబి

బి. శ్రీ

శీతాకాలపు మంచుతెరలు చెట్ల శరీరాల్ని తాకుతూ చక్కిలిగింతలు పెట్టి తనువులు పులకింప జేస్తున్నాయి. అక్కడక్కడా చెట్ల కొమ్మలమధ్యనుండి పిట్టలు తొంగి చూస్తున్నాయి. ఈ గోజుల్లోకి చెట్ల కొమ్మలపైని, బాము ప్రొద్దెక్కి నరికి మంచు బిందువులు సూర్యాల సరాలవలె పెనవేసిపోతాయి. హేమంతపు సూర్యుడుకూడా వింత కాంతులు విరజిమ్ముతూ పయనం సాగిస్తాడు. చిన్న గువ్వలు జిలిబిలిగా తిరుగుతూ యిళ్ళ చందుల్లోకెళుతూ వచ్చేస్తుంటాయి. మంచుతెరలు తొలగగానే రెక్కలు ముడుచుకొని ఏ సీతాఫలం చెట్టు కొమ్మల నందునో యిరుక్కుపోయి వెచ్చని పొరకోసం వెంపర్లాడుతూ యిళ్ళ చందుల్లోకి కూడ వచ్చేస్తుంటాయి.

కొద్దిగా మంచుకిడ్డి ఎండరాగానే అని పలుతావులకు విహారం సాగిస్తాయి. ఈ గువ్వపిట్టలు పొట్టచేత పట్టుకొని తిరిగితిరిగి, అలసిపోయి ఏ చెట్టుకొమ్మల మధ్యళోకేరి రెక్కల్లో తలలు దాచుకుని కునుకుతీస్తాయి.

ఈ గువ్వపిట్టల గుంపాటి వచ్చి శ్రీపతిగారి దొడ్లో వాలింది. వాటి రెక్కల చప్పుడికి చెట్ల ఆకులు క్షత క్షత తెలుపుతున్నట్టు రపరపలాడాయి. తోటంతకూడా రాణీలా ఉండే తెల్లగులాబీ గాలికి రలగంచింది. దాని తలపైనున్న మొగ్గ కిరీటంలాగ మెరిసిపోయింది. రేపో మాపో అది వికసించి భాసించుమానను. అప్పుడు తోటయజమాని, శ్రీపతి గులాబి చెట్టుకు పరిచర్యచేసి యిన్నాళ్ళకు మొగ్గ తొడిగించినందుకు తోటమాలి, అందరికంటే ఉత్సాహంగా గువ్వ పిట్టలూ ఆనందసందోహంలో తేలిపోవచ్చు. తనసొంతంగా భావించే తోటమాలికొడుకు మరీముక్కిపోతాడు. తను పుట్టినతరువాత ఇన్నాళ్లకు స్వయంగా ఆనందించే రోజువచ్చింది. ఇంతకంటే ఆనందం మాదన్నదూ పొందకుండాడు ఈ చిన్న పిల్లవాడు.

శ్రీపతి గులాబి మొక్కను విడేశాన్నుండి రప్పించి తన పూలతోటలో నాటించాడు. అప్పుడే సంవత్సరం కావస్తుంది. ఆ తెల్లగులాబి తనుపుట్టిన మట్టిబిడిచి తను అనుభవించిన గాలి కమ్మదనం విడిచి ఈ సంవత్సరకాలం ఈ పరదేశంలో విశేష ఆదరం మధ్య స్వేచ్ఛావాయువులకోసం అలిసిపోయి నేటికి తనస్వభావాన్ని వ్యక్తంచేసింది. ఈ సంవత్సర కాలంనుండీ శ్రీపతీ, తోటమాలీ ఒక్క పువ్వుకోసం కన్నీళ్ళు కాయలు కాచేటట్టుచూశారు. ఇన్నాళ్ళకు ఆశుభసమయం ఎదురయ్యింది. తోటకు సూతనశోభ కలిగించింది.

శ్రీపతి రెండు రోజుల నుండి ఉదయ సాయం సంధ్యలలో వెళ్ళి దాన్నిచూసి సంతృప్తిగా నిట్టూర్చి వస్తున్నాడు. అతని హృదయం సంతృప్తితో నిండిపోయింది. కాని ఈవేళ మాత్రం వెళ్ళి గులాబి మొగ్గని చూడలేకపోయాడు. ఎన్నో పనుల్లో ఆఖరి గడియల్లో అవాంతరం లేస్తేడి నట్టే శ్రీపతి యీరోజు జేవటానికి వీలులేకుండా జ్వరం తీవ్రత శరీరాన్ని చుట్టుముట్టింది.

తోటమాలిని యింటికి రమ్మని కబురుచేశాడు శ్రీపతి.

గులాబీచెట్టుకు నిండు సంవత్సరకాలం పరిచర్య జేసి మొగ్గ తొడిగించిన తోటమాలి హృదయంలో ఆశాలతలు అల్లుకున్నాయి. ఈవేళ ఎంత సుదినం! తనుపడ్డ శ్రమకి కనీసం ప్రతిఫలంగా ఒక "మెప్పు" అతని హృదయానికి తాకి పులకాంకితుడ్ని జేస్తుంది. కలలుని కిష్టించి ఫలితం పొందకపోయినా, పొంది ఆనందిస్తూ తన పేరు స్మరించితే చాలు—ఎంత ఆనందం అనుభవిస్తాడు సేవకుడు!

తెల్లగులాబి తన తెల్లరేకులు విప్పి ఎలా పండిమొద్దలాంటి చంద్రునివలె నిలబడింది; కన్నెపిల్ల నవ్వులాగ పెన్నిలలో కొన్ని ఆవరించినట్టే, తన మధుర పరిమళం కానికి అందించి తెల్లగులాబి ఎలాగ నిలబడింది, తను నిత్యం దాని కెంత పరిచర్యజేసి మొగ్గ తొడిగేటట్టు జేసింది తన నోటిమీదుగా చెప్పాలని తోటమాలి భూషాయ్‌కోసం ఎదురుచూశాడు. గులాబిచెట్టు పూసినా అది తిను లేకుంటే పూయలేదని అతని నమ్మకం.

ఈ రోజు తెల్లగులాబి చుట్టూ గువ్వలు తిరిగి కేరింతలు కొట్టాయి. దాన్ని రెక్కలతో తాకి నృత్య స్వర్గ పోతోంది.

ఇంతలోనే శ్రీపతిగారి అబ్బాయి వీధిలోనికి వచ్చాడు. వీడు కూడా పశేళ్ళవాడు. తెల్లని దుస్తులు వేసుకుని సుకుమారంగా అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చాడు. నీడిదృష్టి భూషాయ్ కొడుకుపైని పడింది.

భూషాయ్ కొడుకు కొబ్బరి పుచ్చుల రథం కడుతున్నాడు కొబ్బరి పుచ్చులకు కొబ్బరి యీనెలు గ్రుచ్చి తయారుచేసే ఈ బాలలరథం శ్రీపతి గారి అబ్బాయినికూడా ఆకర్షించింది. ఒక పరుగునవచ్చి రథం దగ్గర ఆగి, భూషాయ్ కొడుకుతో కూర్చుని రథం తయారు చేశాడు. రథంపూర్తి కాగానే శ్రీపతి కొడుకు దాన్నిలాగ వారంభించాడు.

"ఇదిగో! నువ్వు సేవకుడివి. నేను రాజుని. రథం త్వరగా లాగాలి" అన్నాడు భూషాయ్ కొడుకు సగర్వంగా.

"ఊఁ! లాగుతున్నాగా, ఇంకా ఇంకా త్వరగాలా?"

"ఊహూఁ! మరీ గట్టిగా కాదు. రథం మూలిపోతుంది!"

"మూలిపోతే ఎంత బాగో!" దీనంగా మొహంపెట్టి అన్నాడు శ్రీపతి కొడుకు.

"అమ్మో! రథం పాడుకాగలదు. రథం పాడైతే కొడతాను సుమా! జాగ్రత్త."

ఈ సంభాషణ విసేసికి శ్రీపతి కోపం మరింత తీవ్రరూపం దాల్చింది. అసలే విసుగుగుతూ వేసారిపోయిన వాడేమో, తన కొడుకుని తోటమాలి కొడుకు సేవకుడనేసరికి "ఒరేవ్! నెనరు నెనరా! బుద్ధిలేదూ?" అని అరుస్తూ కుర్చీలోనుండి లేచాడు. ఈ కేకకు భూషాయ్ అయోమయంగా వణికిపోయాడు. ఎన్నడూ కోపించని శ్రీపతిగారిలా — ఈ కుర్రవాడ్ని తెచ్చిన తనపై ఎందుకు కోపంతో కేకలు వేస్తున్నారో అతనికి తెలియలేదు. కాని భూషాయ్ చూసేసరికి శ్రీపతిగారి రబ్బాయి నోటికి కర్చీఫు పేసి "గుర్రం గుర్రం" అని లాగుకున్నాడు తన కొడుకు.

ఈ దృశ్యం చూసినవెంటనే భూషాయ్ కేమి చెయ్యాలో తోచిందికాదు. భయంతో వణికిపోతూకుర్రాడి చెయ్యి పట్టుకుని వెనక్కిలాగాడు. కుర్రాడు వెనక్కి రాగానే ఊపుకి శ్రీపతిగారి కొడుకు మీదుకి బోర్లపడ్డాడు అతను ఏడుస్తుంటే భూషాయ్ లేవదీయటానికి వెళ్ళకుండా లేపకుండా నుంచుండి పోయాడు. కొడుకుని మాత్రం గట్టిగా కొట్టాడు.

శ్రీపతిగారి అబ్బాయికి నుదిటిపైని గొట్టుకట్టింది. శ్రీపతి తన పుత్రుని నుదిటిపై గొప్పు చూచి కోపంతో బాధతో తోటమాలి కొడుకువైకి ఉరికాడు. పడిక్కే చిన్నకుర్రవాడ్ని పట్టుకుని తన ఇష్టంవచ్చినట్టు కొట్టేశాడు. ఆవేశంతో వెళ్ళి కుర్చీలో కూలబడి తుల్లా లేచి తన కొడుకుని ఇంట్లోకి లాక్కుపోయాడు. భూషాయ్ కొడుకు వయస్సుకు మించిన దెబ్బలు పడలేక పోయేసరికి నోరు దీనాలాపాలు చేసుకుంది. కాని, అవి విని దెవరు!

తండ్రికొడుకులంటే—

'బాబోయ్ కొట్టకండీ! నచ్చిపోతాను" అన్నాడు విషాదం కూడుకుపోయిన కంఠంతో, బాధామయమైన హృదయం భయంతో తల్లడిల్లిపోతుంటేని.

"కొట్టవద్దు" అని శ్రీపతిగారి అబ్బాయి అన్నాడే కాని ఎవరూ వినిపించుకోలేదు. "దెబ్బలు గట్టిగా తగిలితే మందువెయ్యించవచ్చు"అన్నాడు చివరికి ఆ చిన్నపిల్లవాడు

"కూలిపెళవలలో పనకు పాప్యు మేమిటి! నిన్ను కొడకాడా ఆ అనాథ?" అని కేకలువేశాడు శ్రీపతి.

నిజంగా అనాథ కాకుంటే కనీసం కన్నతండ్రి అయినా దయచేస్తాడా?

జ్వరం, ఆవేశం ఆవరించిన శ్రీపతి మెదడు పూర్తిగా ఉన్మాది మెదడు లాగే పనిచేస్తుంది.

భూషాయ్ వచ్చి కాళ్ళపైనపడి "బాబూ! క్షమించండి. ఎప్పుడూ ఇలాగ చెయ్యనివ్వను. వాడు చిన్న పిల్లవాడు. అపరేమో తెలియదు బాబూ! క్షమించరూ?"

"కుడీ, ఎడమ ఉండదాలోయ్!" అంటూ కాళ్ళు విదిలించుకుంటూ విసిరేశాడు శ్రీపతి. విదిలింపుకు భూషాయ్ వెనక్కి పడిపోయాడు.

వెనక్కి పడిపోయిన భూషాయ్ పైకి లేస్తూ "బాబూ! తెల్లగులాబి విసిపింది బాబూ!" అన్నాడు జాలి చిలుకరించినట్టు.

"ఛీ! ఈ వార్త ముందు తెలియజెయ్యకూడదూ? ఇంత ఆలస్యమా? నా గులాబి ఎంత అందంగా, ఆస్వాదనంగా విసిపింది? దాని రేకల్లో ఎర్రదనం ఏమైనా ఉందా?" ఆశ్చర్యతో అతని మాటల్లోకి దూకి వచ్చింది.

కోపాన్ని ఒకింత వెనక్కి పెట్టింది.

"ఎంతో తెల్లగా, మంచుపొరలాగ ఉంది బాబూ. మల్లెపుష్పంలాగ తెల్లగా ఉంది — కాని నన్ను క్షమించరూ?"

"నిజంగా దాన్ని స్వయంగా కోసుకుపచ్చి నా శ్రీమతి తలలోనుంచి కేసు భాగ్యం నాకు లేకుండా ఈ కొడుకు ద్వారం. పనికిమాలిన జ్వరం. నాని నీకు తెలియదోయ్. అదంటే నాకే కాదు మీ అమ్మగారికి కూడా అద్భుతమైన ప్రేమఉంది. ఏమంటావు?" అని ప్రశ్నార్థకంగా భూషాయ్ కళ్ళలోకి చూశాడు శ్రీపతి.

భూషాయ్ కన్నుల్లో నీరు తిరుగుతున్నాయి. నీరు తిరుగుతున్న కన్నులతో జాలిగా చూస్తూ "బాబాయ్ నన్ను క్షమించరూ?"అని మళ్లా ప్రశ్నించాడు. అవునుమరి పుట్టి పెరిగి యజమాని నోటినుండి ఒక్క కార్పణ్యంతోకూడుకొన్న మాట పడని భూషాయ్ గుండె భయంతో, అవమానంతో బద్దలైపోతుంది. సేవకుల వృత్తిలో బ్రతికిన అతనికి కొడుకు కాని, లోకంకాని, సంసారంకాని కనబడటంలేదు. ఒక్క యజమాని అతని ఆదరం తప్పిన అతి నీచపు గడియలు. ఆ ఒక్క మెప్పుపొందని అతని బ్రతుకెందుకు?

"నీకే స్వయంగా కోసి, వాయింటికి తీసుకురావాలనుకున్నా నీ సౌందర్యరాసిని—తెల్లగులాబిని. కాని నేను మాత్రం రాలేను. నువ్వేకోసి, చేత ముట్టకుండా తీసుకురా సుమా!" అన్నాడు శ్రీపతి ఉత్సాహంతో సందిగ్ధం మేళవించి.

"చిత్తంబాబూ! నన్ను క్షమించరూ?" భూషాయ్ ఆ ఒకమాట "క్షమించాను" అనే అయిదక్షరాలూ యజమాని నోటిమీదుగా విని వెళ్ళిపోవాలనుకుని నిత్యం క్షమాభిక్ష నర్థిస్తున్నాడు. కాని యజమానికి సేవకుని హృదయగతభావాలెలాగ అర్థం అవుతాయి?"

"ఛీ! పొండి."

భూషాయ్ మళ్లా తన కొడుకుని కొట్టాడు. అతను నడుస్తున్న వాడిని మరింత గట్టిగా నడవమని మోదాడు. వాడు కొట్టాలు పేకతున్న కాళ్ళతో నడవలేకపోయి నడుస్తూ బాధగా వెళుతున్నాడు. అతని గుండె అంతకంటే బాధనీ, అతని శరీరం అంతకంటే భారాన్ని భరించలేవు.

భూషాయ్ పూలతోటలో ప్రవేశించి తెల్లగులాబివైపు తదేకంగా చూచాడు. ఎందుకో అది విషాదంతో ముడుచుకుపోయి శిరసు వంచేసినట్టు కనబడిందతనికి. ఆ గులాబి చుట్టూ గువ్వపిట్టలు మాత్రం జేరి తిరుగుతూ ప్రాణవాయువులు పోసి బ్రతికించటానికి ప్రయత్నం చేస్తున్నట్టు రెక్కలువిసుకుతూ తిరుగుతున్నాయి.

"బాబాయ్! ఈ చిన్న పిట్టలే, రోజూ వచ్చి తెల్లగులాబితో ఆడుకుంటాయి."

"వాళ్లే!" గట్టిగా అరిచాడు భూషాయ్. ఈ కేకకు ఉలిక్కిపడ్డాడు అతని కొడుకు.

భూషాయ్ తెల్లగులాబి చేరువకంటా వెళ్ళి క్రిందగా బుట్టపెట్టి కత్తిరించబోయాడు.

"బాబాయ్! త్రుంచకు. చెట్టు ఏడుస్తాది!"

"పాడుపెథవా!" అన్న అన్నాలకే నువ్వే కారకుడివి. "మరొకదెబ్బ వేశాడు భూషాయ్ కొడుకుని. కుర్రాడు జాలిజాలిగా బ్రతిమిలాడాడు పువ్వు త్రుంచవద్దని, కాని, తండ్రి వినిపించుకోలేదు. తెల్లగులాబి పెద దాడుణంగా కత్తించి వేసుకుండింది. గాలికో, ఎండకో చెప్పలేను కాని గులాబి విలవిలా తన్నుకుంటున్నట్టు కదిలిపోయింది.

గువ్వపిట్టలు గోలచేస్తూ ఎగిరిపోయాయి. గాలిసెగలకు తోటంతా కోలాహలంగా కదలింది. భూషాయ్ ఆ అమాయ్యమైన మణిలాంట తెల్లగులాబిని ఉద్యానవన హృదయం నుండి దొంగిలించుకుని వెళ్లిపోయాక, భూషాయ్ కొడుకు అక్కడే కూర్చుని విషాదంలో మునుగుపోయాడు. వాడి గుండె బ్రద్దలౌతున్నట్టు, ఒకొక్కసారి "తెల్లగులాబి చనిపోయింది" అనేమాట సమ్మెట దెబ్బలాగ తగులుతూండే అనిపించేది.

చీటికేం లోకం గుండెల్లో భయాన్ని నింపింది. తల్లికి కొడుకు ఇంటికి చేరక పోయేసరికి వెయ్యి ఆలోచనలు పెనుకేస్తూ కొడుకుని వెతుక్కుంటూ బయలు దేరింది.

గులాబిచెట్టు ప్రక్కని కూర్చున్న కొడుకుని ఆ చీకట్లో చూచి యింటికి తీసుకుపోయింది. వాడి కళ్ళు శేషుగ్రంగు పులుముకున్నట్టు ఎర్రగా ఉన్నాయి శరీరం కాలిపోతుంది.

భూషాయ్ యింటికి తిరిగి వచ్చేసరికి పిల్లాడు కలవాట్లు పలుకుతున్నాడు.

"నా తెల్లగులాబి నా కివ్వరూ? కొట్టకండి బాబాయ్!" అని కలవాట్లు పలుకుతూ కేకలు వేస్తున్నాడు.

"నీలోనే నా ఆట.

నీలోనే నా పాట"

అని కలలోనే పాడుతున్నాడు పాపం. శరీరం బాధాయుతమైపోగా, జ్వరంలో మెదడు కరిగిపోతున్న చిన్నపిల్లవాడు—కోటమాలి కొడుకు — తెల్లగులాబి ఆస్తమిస్తాడు.

తెల్లగులాబి కలలో కనబడి తన కేమి చెప్పిందో కాని "చుక్కల్లో తెల్లగులాబి వుంది. అది నన్ను పిలుస్తోంది. వెళ్ళిపోతాను. కొట్టకండి బాబాయ్! నా తెల్లగులాబి పిలుస్తుంది" అని కలవాట్లు పలికాడా రాత్రంతా. ఆ రుర్నాడు తూనుపుదెసలో సింధూరపు రంగు పులసిన తరవాత, ఉదయరాగం లోకాన్ని ఆవరించే సమయంలో ఆ తెల్లగులాబి మిత్రుడు ఇక్కడినుంచి వెళ్ళిపోయాడు అందర్నీ విడిచిపెట్టి.

* * *

మరి రోజున తెల్లగులాబి చెట్టు మనోవేదనతో కుమిలిపోతున్నట్లు వాడిపోయి కనబడింది. అది రోజు రోజుకీ వాడిపోతుంది కూడాను.

సంవత్సరాలు గతించి పోయాయి. తెలి నుంచుతెర లెన్నో వచ్చిపోయి లోకం గర్భంలో లీనమైపోయాయి. చలిగాలి గిలిగింత లెన్నో వెళ్ళిపోయాయి వాటి ముసలివైపు లోకంలో విడిచిపెట్టకుండాను.

హెచ్చు తగ్గులు సృష్టించుకొని బాధలుపొందే మనుష్యులమధ్యకి వాటి నుండి గువ్వ పిట్టలు తెలియించు తెరల్ని చీల్చుకొని రావటం మానేశాయి ఇ తభ తూనాన్ని లోకంలో కల్పించిన మానవులమధ్య కలావస్తాయి నిర్భయంగా అన్నాయి అమాయకపక్షులు.

కాని నేటికీ కూడా మరీ టూరి సందుల్లో తెల్లగులాబిని తన పుత్రునికి ఇచ్చినేడుకుని తిరిగే భూషాయ్‌ని చూడవచ్చు. పిచ్చి భూషాయ్ తెల్లగులాబిని తన పుత్రుని కివ్వమని, మీరీ టూరి సందుల్లో అతనికి తటస్థపడితే ప్రాధేయపడతాడు. కాని, ఆ తెల్లగులాబి లోకంలో లేదని ఉన్మాది భూషాయ్‌కి తెలియదు పాపం.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

మచిలీపట్టణం డివిజన్ వారి ప్రథమ వార్షిక కరపత్రం మాకందినది.

ఆవాహన

శ్రీ "సత్యం"

ప్రియసఖి ప్రేయసీయని
పిల్చి పిల్చి నా యెలుంగు
జీరవడెను సలుకవేల?
సిగ్గా! మరి వినిపించద?

వలచి వలచి నీ అందం
తలచి తలచి నాడెందం
పొగలు సెగలు రగిలి రగిలి
పొగులు చుండెనహో సఖి!

వేచి వేచి రే బవళ్లు
ఎదురుచూచి నాదు కళ్ళు
కాయలు కాచెను నా వయి
కరుణరాద! కావలేవ?

నిరాశ దూరమ్ము గాగ
దురాశా దుర్విదగ్ధ
ప్రళయహేతి వలయము చ
ల్లార్చివైచి తరలి రమ్ము!

నీ సుందర నుర్వరూప
మే సరసుని మోహింపదు?
నీ స్వయం వరమ్మనంగ
నెవ్వడు విచ్చేయకుండు.

విను మొక్కొక్కడు తపించి
నిను మెప్పించి వరించగ
వివిధ విచిత్ర చిత్ర సం
విధానముల నేతెంచిరి!

ఒకడు విశ్వగోళమంత
బ్యూర నీడ్వలేక పేము
కర్ర చేత నూపుకొంచు
నర వాహనమున వచ్చెను!

ఒకడు నిన్ను గొనిపోవగ
సకలోర్వీజన రక్త
మొన్డిచ్చి ధనపు సంచులలో
మోయలేక మోసి తెచ్చె!

అదుగో అతడు మేధావి
అతని జూచి మోసపోకు
మస్తిష్కపు మహిమమెచ్చి
తల పగిలే రోజు వచ్చె!

అదుగో రణ శూరుడు
అమోఘ వినాశ కారుడు
బాంబుల నిరు చంకలెత్తి
పరుగున విచ్చేసె నతడు!

బాహాబల దర్పమ్మున
పయ్యెద చే బట్టిలాగి
నీ యెదలో చిచ్చుపెట్టు
నతడే ఒక లయకారుడు!

అలుక జెందకే శాంతీ
వలపు మానకే శాంతీ
నిసర్గ నిర్మల శాంతీ
అసమాన ప్రియ శాంతీ!

నేను సఖి! నేను సఖి?
నేను సఖి! ద్విశతకోటి
మానవ ప్రతిధిని సఖి
దానవ ప్రకృతి విరోధిని!

చెలియ! నీ మంజీర
మంజులారవము నా
మదిని మార్మోగ నె
వ్విధిని మరువ గలాడ!

హేమ భాండమునందు
ప్రేమామృతము నింపి
రామ! నీ మధు రాధ
ర మ్మాన వచ్చితిని!

చాలిక జాగు సఖి!
రమ్మిక వేగ సఖి!
ప్రియ శాంతీ! శుభో
దయ శాంతీ! నభో
మయ శాంతీ! శాంతీ!

రమ్ము సఖి! ప్రత్యక్షము
కమ్ము సఖి! జగజ్జనా
వళి శుభోద్వేల శ్రాంతి
సధమున రారమ్ము శాంతి!

స్వీకారం

తప్పటడుగు (నాటకం)

వెల: రు. 1—0—0

రచయిత:

శ్రీ ఓ. యస్. మూర్తి

ప్రతులకు: రాంపల్లి శేషతల్పశాయి బాపట్ల (గుంటూరుజిల్లా)

★

విశ్వగాథ భాషా విమర్శన

(వేదాంత గ్రంథం)

రచయిత్రి:

శ్రీమతి

ఉండవల్లి లక్ష్మీకాంతమ్మ

వెల: రు. 1-0-0

ప్రతులకు: రచయిత్రి చేర, టంగుటూరు, ఒంగోలు తాలూకా అని వ్రాయాలి.

★

మా భూమి

రచన:

శ్రీ సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు.

వెల: రు. 1-25 నయాపైసలు

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, — విజయవాడ-2.

★

చెరగని అక్షరాలు

(కథల సంపుటి)

రచయిత:

శ్రీ ఇనుకపల్లి దక్షిణామూర్తి

వెల: రూపాయి.

ప్రతులకు: నవ్యభారతి, 160 హిమాయత్‌నగర్, హైద్రాబాద్.

★

చైతన్య స్రవంతి (కథలు)

రచన: శ్రీ బుచ్చిబాబు

వెల: రూ బాయి

ప్రతులకు: ఆదర్శ సాహిత్యమాల, హైద్రాబాదు.

★

నవజీవన (మాసపత్రిక)

ఎడిటర్: శ్రీ బి. యస్. మూర్తి

విడిప్రతి వెల: 50 నయాపైసలు

సంవత్సర చందా: 5 రూపాయలు

ప్రతులకు:

నవజీవన, 13 వాల్‌టాక్స్‌రోడ్ పి. టి. మద్రాస్

ఎంజలిక

మూలం: కర్ట్‌జీస్లర్ అనువాదం: అంగుమంత్

చిన్నతనంలో ఆమె ఎప్పుడూ వెంకటగావుండేది మిగతాపిల్లలందరూ బలిసిపోట్లుగా, పోలీసువాళ్ళుగా అడుకుంటూంటే యీ అమ్మాయి మాత్రము ఎక్కువసేపు గుమ్మముదగ్గరకూర్చొని తన విశాలమైనటువంటి కళ్ళతో, తల్లుని తమ పిల్లలను తీసుకొని పోతూంటే అలాగ చూస్తుండేది. కొప్ప కొప్ప స్త్రీలని చెప్పుకోవడే వనితలందరూ ఆమె తండ్రి దగ్గరకి సాయంకాలమప్పుడు వస్తూ పోతూంటే యీమె గుమ్మం దగ్గర కూర్చుని వుండేది. వీరందరూ ఏదో ఒక విందుకుపిలిస్తే వచ్చిన వాళ్ళలా ఎంజలికను అవీ యివీ తెమ్మని వుత్తర్వులు జారీ చేస్తూండేవారు. ఈ రకము స్త్రీలంటే ఎంజలికకు భయము. తిన్నింతా చూస్తూ ఆమె తండ్రి నవ్వేవాడు. ఆయన తప్పత్రాగి ఆయన వాడికత్తితో ఆ మెను పొడవకపోతే యింకా భీతావహంగా వుండేది.

క్రొత్తగా ఎంజలిక ఒక్కతే ఒంటరిగా గుమ్మములో కూర్చునేది. ఆ తర్వాత కొన్నాళ్ళకు ప్రతిరోజూ సాయంత్రం హెచ్చట్ట ఆమె ప్రక్కన ఒగి కూర్చునేవాడు. అది ఎప్పుడు ఆరంభం అయిందో ఎవరూ చెప్పలేరు. హెచ్చట్టనుటకు ఆ ప్రక్కన తప్పక వుండేవాడు. ఎవ్వరికీ అది ఆశ్చర్యం కలుగలేదు. వాళ్ళిద్దరికీవీరచ్చాలేకుండా వివాహం అయియుండదు అని అనుకున్న వాడికికూడా అటువంటిది ఏమీ లేకుండా పెండ్లి అయిందని తెలిసినప్పుడు ఏలాంటి ఆశ్చర్యములగలేదు.

అది 1943 సంవత్సరము. అప్పుడే ఆ ఉత్తర బోహిమియా పారిశ్రామిక పట్టణంలో యుద్ధవిరామం అతి బాధాకరమైన జాడలను వదలి వెళ్ళింది. ఎంజలికకు అప్పుడు 19 ఏండ్లు. అయితే ఎవరయినా ఆమెను చూస్తే యింకా చిన్నదని, బహుశా 16, 17 ఏండ్లని అనుకుంటారు. యవ్వనం ఆమెలో మూర్తీభవించింది. నిర్వివాదంగా అంతకుముందు రెండు మూడేండ్లలో ఎంతో ఆ అమ్మాయి పెరిగింది. ఆమె వేసుకొనివుండే ఆఛాయపోయిన డ్రస్సును తోసుకొని ముందు కొచ్చున్నాయి ఆ మె పాలిండ్లు. అట్లయినా ఆమె విగ్రహం అతి సుకుమారంగా సూర్యరశ్మికే కందిపోతుందేమో ననిపిస్తున్నది. క్రొత్తవాళ్ళ వీక్షణములను భరించలేని భయగర్భితమైన ఆ విశాలనయనములు ఆ అభిప్రాయాన్ని కలుగజేస్తాయి. కాని ఆమె తల్లి తన భర్తచే ఎన్నిసార్లు హింసింపబడి, క్రమేణా క్షీణించి మృత్యువన్ని ధిని చేరుకున్నదీ, తప్పత్రాగి వచ్చి తన తల్లిని ఎన్నిసార్లు యాతనలు క్రూరంగా కొట్టిందీ, ఆమె దహన సంస్కారములు నాటి రాత్రి పరాయి స్త్రీని ఆయన అనుభవించిందీ, ఆ తర్వాతి.....యిలాంటివన్నీ తెలిసిన వృద్ధునికుండే విజ్ఞానానుభవములు ఆమె కళ్ళల్లో నుండి తొంగిచూస్తుంటాయి. అటువంటి దృశ్యములు ఆమె బహిర్గత పరిణామాన్నివృద్ధిచెందనీకపోయినా అంతరంగికంగా ఆమెను వికసింపజేశాయి.

పెండ్లయిన నాల్గయిదు వారాలు ఆమె జీవితములో చాలా సంతోషభరితమైన కాలమని చెప్పాలి.

ఆమె తల్లినవుతాను అని అనుకొంటూండగనే హెర్బర్టు వైద్యానికి నెళ్ళవలసి వచ్చింది. ఆయన మరణవార్త ఆమె ఏడోమాసం గర్భంతో వుండేటప్పుడే తెలిసింది. ఆమె మనస్సు ఏమవుతుందోనని బంధువులు భయపడ్డారు. ఆస్పత్రి నుండి వచ్చేటప్పటికి యింకా నీరసం అయిపోయింది. కాని ఆమె హృదయాంతరాళాలు నిర్మలంగా వుండిపోయినాయి. ఆమెకిద్దరూ మాత్రం చనిపోయింది. ఆస్పత్రిలోనే చనిపోయింది. చుట్టుకునిపోయే ఆ పట్టిల్లోని నిశ్శబ్దాన్ని సహించలేకపోయింది. పైగా ఎక్కువమందిని పైన్యాలో చేర్చుకుని కొద్దీ, మరీ చిరుతివాళ్ళను పైన్యంలో గుర్తుగా చేసుకోకొద్దీ, యిళ్ళల్లో వుండే కొద్దిరుంది ఎక్కువమంది చేయవలసి వచ్చింది. లేబర్ సర్వీసులోకి గాని, వుమెన్స్ ఆక్జిలరీకోర్సులలోకి గాని పోకుండా తప్పించుకోవేందుకు ప్రక్కవీధిలోని రొట్టెలు కాల్చేవాని దగ్గరచేరింది. జిల్లా జాబితాయందునికి తిను లండారము అరపరపరా చేయటానికి, తప్పత్రాగేటప్పుడు తోడుండటానికి ఈ రొట్టెలాయనను పైన్యానికి పొమ్మనలేదు. రొట్టెల గిడ్డంగిలో తెల్లవారుజామున నుండి మధ్యాహ్నము రెండు మూడు గంటల దాకా రోజూ పన్నెండు గంటల పాలు ఎంజలిక పనిచేసేది.

అంతా పని అయినతర్వాత గిడ్డంగి నంతా శుభ్రంగా తుడ్చికిడిగి పొయ్యిలోకి కొట్టెలు, బొగ్గులు మోసేది. చాలా సార్లు ఆ త్రాగుబోతు బొగ్గుల షెడ్డులోకి, పిండి గదిలోకి ఆమె వెంటబడేవాడు. ఒక్కసారి బొగ్గుల చుట్టనువిసిరి వాడి కాళ్ళమీదపడు గెత్తిపోవడంవల్ల తన్నుతాను రక్షించుకోలిగింది. ఆ రాత్రి యింటికిపోయిన తర్వాత తన ఒళ్ళంతా వాచి నొప్పి చేస్తున్నట్టు అనిపించింది ఆవిడకి ఆ పొయ్యిసెగకు, ఆ ఆరిపోవుటకు మగత ప్రపంచమంతా మెండ్రుబారిపోయినట్లు అనిపించింది.

జిల్లా జాబితాయందుని మోసాలలో 'దర్యాప్తు' జేసే గౌరవ న్యాయస్థానమును స్థాపించడ మొకటి. అప్పుడప్పుడే 'దర్యాప్తు' ప్రారంభ మవుతూంది. ఆ సమయంలో బర్నార్డను ఆమె కలుసుకుంది.

మొట్టమొదట ఆవూళ్లోఆడవాళ్లందరూ ఏం గుసగుస లాడుకుంటున్నారో ఎంజలిక నమ్మలేదు. కాని ఒకరోజు ఆవిడే చూచింది. ఒక ఎద్దు మీద నన్న స్త్రీని, నున్నగానొరిగినటువంటామెను కూర్చుండబెట్టి హిట్లరు మూకలందరూ చుట్టూచేరి కేకలువేస్తూ తరుముతూ యున్నారు. ఆమె పేపున 'విశాల జర్మన్ సామ్రాజ్య వీరోఘలతో సంబంధముండిన వెలయాలి' అని నోటీసు ఒకటి యున్నది. ఎంజలికకు ఆ మనిషి తెలుసును. యుద్ధ ఖైదీల శిబిరము దగ్గర జవాను పని చేస్తూ యుండినామె. ఆవిడ ఒక ఫ్రెంచి ఖైదీకి ఆమె ఒక రొట్టెముక్క యిచ్చిందని అన్నారు. ఆవిడ వెంటపడ్డ ఆ మూకలో తనతండ్రిని ఎంజలిక చూచింది.

ఆతర్వాత ఆమె ఆంతరంగిక చిత్రపటములో ఆ ఫ్రెంచిఆయన ఎందుకు మాసిపోలేదో ఆ మె కే తెలియలేదు. అంత చెప్పుకోదగిన సంఘటన ఏమీ జరగలేదు., ఒకరోజు మధ్యాహ్నము రొట్టెలను ఆమె యజమాని దగ్గర యిస్తూ వుండినది. యజమాని ఒక్కొక్కసారి పడేసి పడేసి రొట్టెలు లెక్కపెట్టి ఫ్రెంచి ఆయనచేతిలో పెట్టితే వాటిని బండిలో పెట్టేలోపల పొరావాడు మళ్ళీ ఒకసారి లెక్కపెట్టిచూచేవాడు.

అప్పటికి ఎంజలిక బాగా అలిసిపోయివుండాలి. ఒక రొట్టెల పరువు తన చేతులు పట్టుకోలేక పోయినందున నేలమీదపడి పోయినాయి. యజమాని వుగ్రుడై అరుస్తూవుంటే ఆ ఫ్రెంచి ఆయన వెంటనే ముందుకు వంగి ఆ రొట్టెలన్నింటినీ ఏరి ఆమె

(మిగతా 7 వ పేజీలో)

త్వరలో విడుదల కానున్న విక్రమ్ ప్రొడక్షన్సువారి 'కుటుంబగౌరవం' చిత్రంలో సావిత్రి, రామారావు.